క్లుప్తంగా

అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

సింగరాయకొండ: మండల కేంద్రంలోని బాల యోగినగర్ సెంటర్‌లో సుమారు రూ..61 లక్ష లతో నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్ నిర్మాణానికి సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీ రాంజనేయస్వామి, కలెక్టర్ తమీమ్ అన్సా రియా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొ న్నారు. అనంతరం కలెక్టర్ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించి అక్కడ జరుగు తున్న పనులు వేగవంతం చేయాలని సూచిం చారు. గతంలో జాతీయ రహదారుల శాఖకు ఇచ్చిన ఆర్అండ్‌బీ బంగ్లా ప్రస్తుతం ఖాళీగా ఉందని దానిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, సోషల్ వెల్ఫేర్ డీడీ లక్ష్మానాయక్, ఎంపీడీవో జయమణి, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

కొండపి: మండలంలో ఎనిమిది మంది విద్యా ర్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని మండల విద్యాశాఖ అధికారులు కే సురేఖ, పీ రామారావులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల నుంచి పీవీ మహిజ శ్రీ, కే రిషిత, జి మీనాక్షి, వై.గోపిక, ఎల్. అనోన్య, ఎస్.భార్గవి జె.ప్రశాం తి, కే. ఉప్పలపాడు నుంచి సీహెచ్. మృదుల ఎంపికయ్యారన్నారు. మండలంలో కొంతమం ది విద్యార్థులకు సీట్లు వచ్చే అవకాశమున్నా దరఖాస్తు చేయకపోవడంతో ట్రిపుల్ ఐటీ సీట్లకు దూరమయ్యారని తెలిపారు. అనం తరం విద్యార్థులను ప్రిన్సిపాల్ అరుణ, ఉప్పలపాడు జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సూసన్న కుమార్, సిబ్బందిని ఎంఈవోలు ప్రత్యేకంగా అభినందించారు.

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యం



ఇంటింటి సర్వేలో వివరాలు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

పామూరు: స్వచ్ఛ గ్రామాల లక్ష్యానికి ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని ఐవీఆర్ఎస్ గ్రామ పంచాయతీ ఇనిమెర్లలో శుక్రవారం ఎంపీడీఓ బ్రహ్మయ్య ఇంటింటా వ్యర్థాల సేకరణపై గ్రామస్తులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఇళ్లలోని వ్యర్థాలను రోడ్లపై, కాల్వల్లో వేయకుండా నిర్దే శిత ప్రాంతంలోనే వేసి మెరుగైన పారిశుధ్యా నికి సహకరించాలన్నారు. అనంతరం గ్రామ సమీపంలోని చెత్త నుంచి సంపద తయారీ కేం ద్రాన్ని పరిశీలించారు.

బ్యాగులు, యూనిఫామ్ పంపిణీ



బ్యాగులు అందుకున్న విద్యార్థులతో హెచ్ఎం, గ్రామస్తులు

సీఎస్‌పురం(పామూరు): విద్యార్థులు ప్రభుత్వం అందజేసిన స్కూల్ బ్యాగ్‌లు, యూనిఫామ్స్ ఉపయోగించుకోవాలని హెచ్ ఎం షరీఫ్ అన్నారు. మండలంలోని అంబ వరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, యూనిఫాంలను హెచ్ఎం షరీఫ్, పాఠశాల పూర్వవిద్యార్థుల అసోసియేషన్ ప్రతినిధి గుంటిమడుగు కృష్ణంరాజుతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొం డూరు కొండయ్య, ఎస్ఎంసీ చైర్మన్ మద్దులూరి వెంకటనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): అన్ని ప్రభుత్వ పాఠ శాలల్లో జూలై 05వ తేదీన తలపెట్టిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజుల కొండారెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని ముక్లపాడు మోడల్ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన దాత మాలకొండారెడ్డి సమకూర్చిన నోట్‌పుస్త కాలు, విజ్ఞాన పుస్తకాలను విద్యార్థులకు అందజే శారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్నయ్య, రామకృష్ణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం చేయాలి

గుడ్లూరు: జూలై 9వ తేదీన దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని పొట్లూరులో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పీ తిరుపతమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా సమావేశానికి జిల్లా కార్య దర్శి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిందని మండి పడ్డారు. తల్లికి వందనం అంగన్‌వాడీల పిల్లలకు వేయకుండా వీరికి మొండిచేయి చూపించిందని మండిపడ్డారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సీఐ టీయూ మండల కార్యదర్శి కొట్టె వంకయ్య, సెక్టార్ లీడరు కొమరగిరి సునీత, చేవూరు వర లక్ష్మి పాల్గొన్నారు.



బస్టాండ్ ఆవరణంలో ఖాళీ బీర్ బాటిళ్లు



నిరుపయోగంలో ఉన్న మరుగుదొడ్లు



టంగుటూరు బస్టాండ్‌ను పరిశీలిస్తున్న రీజినల్ మేనేజర్ వెంకట్రావు (ఫైల్)

సమస్యల స్టాండ్ !

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా టంగుటూరు బస్టాండ్
- కనీస వసతులకు నోచుకోని వైనం
- మాటలకే పరిమితమైన రీజినల్ మేనేజర్ హామీ
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

టంగుటూరు:

జిల్లాలో ఏ బస్టాండ్ చూసినా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. బస్టాండ్ ఆవరణలోకి అడుగుపెట్టామంటే చాలు ముక్కుపుటాలు అదిరే దుర్వాసన, సరిగా ఉండని మరుగుదొడ్లు, పెచ్చు లూడిన పైకప్పులు మనకు స్వాగతం పలుకుతుం టాయి. మండల కేంద్రం టంగుటూరు బస్టాండ్‌లో కనీస వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో రాత్రి వేళలో మందుబాబులకు అడ్డాగా మారింది. రాత్రి వేళలో జనసంచారం లేకపోవడం తో బస్టాండ్ ప్రాంతంలో వ్యభిచారం కూడా సాగు తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కనీస వసతులు కరవైవు..

బస్టాండ్‌లో కనీస వసతులు కరువయ్యాయని ప్రయా ణికులు ఆరోపిస్తున్నారు. బస్సుల కోసం ప్రయాణి కులు వేచి చూసే సమయంలో దాహం వేస్తే బయటికి వెళ్లి కొనుక్కుంటున్నారు. తాగడానికి కనీసం మంచి నీరు కూడా కరువయ్యాయి. బస్సుల్లో ఎక్కువ శాతం పేద, మధ్య తరగతి ప్రజలే ప్రయాణిస్తుంటారు. మరుగుదొడ్లయితే మరీ అధ్వానంగా ఉన్నాయి. వీటిని ఉపయోగించుకుంటే ఉన్న రోగాలకు బదులు మరిన్ని రోగాలు వస్తాయని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరైన నీటి సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు బస్టాండ్ ఆవరణలో ఉన్న ఖాళీ ప్రదే శంలో మూత్ర విసర్జన చేస్తున్నారు. బస్టాండ్ నిర్మించి చాలా ఏళ్లు కావడంతో స్లాబ్ పెచ్చులూడి ప్రయాణి కుల మీద ఎక్కడ పడతాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



మూసి వేసి ఉన్న కంట్రోల్ పాయింట్



బస్టాండ్ ఆవరణంలో మొలిచిన పిచ్చి చెట్లు

తెరుచుకోని కంట్రోల్ పాయింట్..

బస్టాండ్‌లోని కంట్రోల్ పాయింట్ ఎప్పుడు వెళ్లినా మూసివేసి ఉంటుందని ప్రయాణికులు అంటున్నారు. తమ గ్రామానికి వెళ్లే బస్సు ఏ సమయంలో వస్తుందో, అసలు బస్సు ఉందో లేదో ? ఎవరిని అడగాలో అర్థం కాక తికమకపడుతున్నారు. కంట్రోలర్ ఉంటే ఏ బస్సు ఏ సమయానికి వస్తుంది ? అసలు బస్సులు వస్తున్నాయా ? లేదా అని పర్యవేక్షిస్తూ ఉంటారు.

కొన్ని బస్సులకే పరిమితం..

టంగుటూరు బస్టాండ్‌లోకి అన్ని బస్సులు రావడం లేదని దాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని ప్రయాణికులు వాపోతున్నారు. కొన్ని బస్సులు మాత్రమే మొక్కుబడిగా వస్తున్నాయని, కొన్నిసార్లు బస్సుల కోసం ఎంత సమయం ఎదురు చూసినా బస్సులు రావడం లేదని తెలిసి బొమ్మల సెం టర్‌లోకి వెళ్లి ఆటోల్లో గ్రామాలకు చేరుకుంటున్నారు.

> బస్టాండ్‌లోకి రాని బస్సులు..
>
> 
>
> ఒంగోలు–సింగరాయకొండ–కందుకూరు తదితర గ్రామాలకు ప్రయాణించాలంటే స్థానిక బొమ్మల సెంటర్ వద్ద బస్సులను ఎక్కాల్సి వస్తోంది. నేను గతంలో ఒంగోలు వెళ్లడానికి టంగుటూరు బస్టాండ్‌కి రాగా ఎంతసేపు ఎదురు చూసినా బస్సులు రాలేదు. చివరికి బయటికి వెళ్లి ఆటో ఎక్కి ఒంగోలు చేరుకు న్నాను. అధికారులు స్పందించి బస్సులు టం గుటూరు బస్టాండ్‌కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.
>
> – ఆర్ వెంకటనారాయణ, ప్రయాణికుడు

కొన్ని బస్సులు హైవేల మీదే ప్రయాణికులను వదిలి పెట్టి వెళ్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు డిమాం డ్ చేస్తున్నారు.

మంత్రి మాటకే దిక్కులేదు..

మార్చి 9వ తేదీన ఒంగోలు ఆర్ఎం వెంకట్రావు బస్టాండ్‌ను మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆదేశాలతో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పరిశీ లించారు. రెండు రోజుల్లో మరమ్మతులు చేయించి అన్ని బస్సులను టంగుటూరు బస్టాండ్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి పురోగతి లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

బడిబయట పిల్లల సర్వే పక్కాగా ఉండాలి



జరుగుమల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీవో రమణమూర్తి



హనుమంతునిపాడులో సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

జరుగుమల్లి(సింగరాయకొండ): బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా బడిబయట పిల్లలను గుర్తించి చిన్నారుల సమగ్ర సమాచారాన్ని సేకరిం చాలని ఎంపీడీవో రమణమూర్తి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. జరుగుమల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్ర వారం బంగారు బాల్యంపై అవగాహన కల్పిం చారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలోని మహిళా పోలీసులు ఆయా గ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, పాఠశాలల్లో చదువుకునే వారి జాబితాను సిద్ధం చేసి వివరాలను యాప్ అప్‌లోడ్ చేయాలని సూచించారు. సర్వేను 27వ తేదీ నుంచి జులై 7వ తేదీ లోపు పూర్తి చేయాలని సూచించారు. ఎంఈవో బీ నాగేంద్రవ దన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: బంగారు బాల్యం సర్వే ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఎం.రంగ సుబ్బరాయుడు అన్నారు. శుక్రవారం ఆయన సచివాలయ కార్యదర్శులు, మహిళా పోలీసుతో సమీక్ష నిర్వహించారు.

పనిప్రదేశంలో ఉపాధి కూలీ మృతి

సింగరాయకొండ: పనిప్రదేశంలో ప్రమాదవశాత్తు గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి చెందాడు. ఈఘటన శుక్రవారం ఉదయం మండలంలోని పాకల పాతచెరువు వద్ద జరిగింది. అందిన వివరాల మేరకు.. పాకల గ్రామ పంచాయతీ ఆది ఆంధ్ర కాలనీకి చెందిన ఉపాధి కార్మికుడు రేణు మాల లాజర్ (62) ప్రతిరోజు ఉపాధి పథకం పనికి గ్రామ శివార్లలోని పాత చెరువు వద్ద జరిగే పనికి వెళ్తుండేవాడు. ప్రతిరోజు లాగే ఇవాళ కూడా అతని పాత చెరువు వద్దకు వచ్చి పని చేసే క్రమంలో అతను అకస్మాత్తుగా పడిపోయాడు. దీంతో అతనిని వెంటనే ప్రైవేటు వాహనంలో సింగరాయ కొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాని ఆస్పత్రి వద్దకు వెళ్లేటప్పటికి అతను మృతి చెంది నట్లు ఆస్పత్రి వర్గాలు ధ్రువీకరించారు. మరణవార్త తెలుసుకున్న ఎంపీడీవో డీ జయమణి, ఏపీవో సుభాషిణి, ఫీల్డ్ అసిస్టెంట్ రమాదేవి, సిబ్బంది అతని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లాజర్ మరణవార్త ఉన్నతాధికారులకు తెలిపి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం వచ్చేలా కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

నేటి నుంచి మొహర్రం పండుగ వేడుకలు



చావిడిలో ముస్తాబై ఉన్న పీర్లు



చావిడిలో గ్రామోత్సవానికి సిద్ధమవుతున్న పీర్ల గుమ్మటం

పామూరు: హిందు, ముస్లింలు మతసామరస్యంగా నిర్వహించుకునే పీర్లపండుగ (మొహర్రం) వేడుకలు నేడు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. వారం రోజులపాటు జరిగే ఈ వేడుకలు నేడు ప్రారం భమై జూలై నెల 7వ తేదీ సోమవారం వరకు 10 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ముజావర్‌లు తెలి పారు. ఈసందర్భంగా ముజావర్‌లు పట్టణంలోని పూలమార్కెట్ సెంటర్, సీఎస్‌పురం రోడ్డు, కనిగిరి రోడ్డులలోని పీర్లచావిడి, దర్గాలను, మండలంలోని గోపాలపురంలో గల దర్గాలను ప్రత్యేక విద్యుద్దీపా లతో సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు పీర్లను ప్రత్యే కంగా అలంకరిస్తున్నారు. అదేవిధంగా మార్కెట్ సెం టర్‌లోని పీర్ల గుమ్మటాన్ని గ్రామోత్సవం చేసేందుకు విశిష్ట అలంకరణతో సిద్ధం చేస్తున్నారు. మొహర్రం వేడుకల్లో భాగంగా ముఖ్య ఘట్టాలు ఈనెల 30వ తేదీ సోమవారం పీర్ల పెట్టెలు దించి ఉత్సవం నిర్వహించు ట, జులై 2వ తేదీన పీర్ల గుండం తవ్వించుట, 4 తేదీన చినసరిగత్తు, గ్రామోత్సవం, 5న సందు, 6న పెద సరి గత్తు, 7న పీర్లు వేకువజామున గుండప్రవేశం అనం తరం సాయంత్రం పీర్ల జలప్రవేశంతో మొహర్రం వేడుకలు ముగుస్తాయని ముజావర్ ఖాజామొహిద్దీన్ తెలిపారు.

65 మందికి వైద్య పరీక్షలు



మర్రిపూడిలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న వైద్యాధికారి వీరబాబు



బిట్రగుంటలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో రమణమూర్తి

మర్రిపూడి: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తం గా ఉండాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి వీర బాబు అన్నారు. శుక్రవారం స్థానిక సచివాలయం వద్ద వైద్యాధికారి వీరబాబు అధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 65 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ తదితర వ్యాధి రోగులను గుర్తించి మం దులు పంపిణీ చేశామన్నారు. అనంతరం మలేరియా మాసోత్సవాల సందర్భంగా అవగా హన ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌ఓ నాగేశ్వ రరావు, మలేరియా యూనిట్ అధికారి కృష్ణ, సూప ర్వైజర్ రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ, ఆరోగ్య కార్యక ర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): గ్రామాల్లో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉం చుకుని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని ఎం పీడీవో రమణమూర్తి విజ్ఞప్తి చేశారు. జరుగుమల్లి మండలం కే బిట్రగుంట గ్రామంలో శుక్రవారం ఉదయం జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఎం పీడీవో రమణమూర్తి స్వయంగా పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి షఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద కేంద్రాలతో ఆదాయం



చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో హనుమంతరావు

పీసీపల్లి: చెత్త నుంచి సంపద కేంద్రాలతో ఆదా యాన్ని సమకూర్చుకోవాలని ఎంపీడీవో హనుమం తరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరి ధిలోని గుదేవారిపాలెం, మారెళ్ల గ్రామాల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలను పరిశీలించి పలు సూచ నలు అందజేశారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా వేయాలని, దాని ద్వారా వర్మీకంపోస్టు ఎరువులను తయారు చేసుకుని రైతులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అనంతరం సచివాలయా లను పరిశీలించి సిబ్బంది అందరూ అందుబా టులో ఉండాలని సూచించారు. ఇటీవల పింఛన్ల పంపిణీలో అవకతవకలు జరుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. లబ్ధిదారుల దగ్గర నుంచి నగదు వసూలు చేసినట్లు పలువురు ఫిర్యాదులు చేశారని, మరోసారి ఇలా జరిగితే అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుం టామని ఎంపీడీవో హెచ్చరించారు.

మలేరియా నివారణపై అవగాహన తప్పనిసరి

- జిల్లా మలేరియా అధికారి మధుసూదన్‌రావు



అవగాహన ర్యాలీలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, జిల్లా మలేరియా అధికారి

కనిగిరిరూరల్: మలేరియా నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కే సృజన అన్నారు. మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా శక్రవారం మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో అవ గాహన, ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా సబ్ యూనిట్ అధికారి రామాంజ నేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి ఎన్ మధుసూదన్ రావు మాట్లాడుతూ అంటువ్యాధులు, జ్వరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. దోమ కాటుకు గురైన వెంటనే రక్త పరీక్షలు చేయించాలని తెలిపారు. ఇంటి లోపల బయట పరిసర ప్రాం తాల్లో మురుగు నీరు, నీరు నిల్వ లేకుండా పరిశు భ్రత పాటించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. 2030 నాటికి మలేరియాను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వెంకట ఫణి, హెచ్ఎం జీ సంజీవి, పల్లా కోటి రత్నం, మంద్రు రమేష్, వైద్య ఆరోగ్య సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు పెరుగు శ్రీధర్, శానటరీ ఇన్స్‌పెక్టర్ ఎస్‌కే నాయబ్ రసూల్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

దేశంలో మతాల ఆధారితంగా రాజకీయాలు



కరపత్రాలు, వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

కనిగిరిరూరల్: దేశంలో మతాల ఆధారితంగా రాజకీయాలు జరుగుతున్నాయని.. ఇది సరైంది కాదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై రవీంద్ర బాబు అన్నారు. స్థానిక దరిశి చెంచయ్య భవన్‌లో గురువారం సీపీఐ రాష్ట్ర మహాసభల కరపత్రా లను, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వై రవీంద్రబాబు మాట్లాడుతూ దేశం లౌకిక దేశమని.. కానీ నేడు బీజేపీ కుతంత్రాలతో ఎన్నికల విధానంను విధ్వంసం చేస్తోందన్నారు. ఆగస్టు 20 నుంచి 25వ తేదీ వరకు ఒంగోలులో జరిగే మహాసభలకు పార్టీ శ్రేణులు, కార్మిక వర్గాలు, అభిమానులు, కార్యకర్తలు అధిక సం ఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, పార్టీ మండల కార్యదర్శి జీపీ రామారావు, ఎస్‌కే గులాం, ఏఐటీయూసీ, ఏఐవై ఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జీ బాలిరెడ్డి, పుట్టా సుబ్బారావు, పవన్ కళ్యాణ్, ఖాశింపీరా, తదిత రులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత



వార్డుల్లో పర్యటిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరిరూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 16వ వార్డు పరిసర ప్రాంతాల్లో శుక్రవారం చైర్మన్ గఫార్ పర్యటిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లల్లోనుంచి వ్యర్థాలను చెత్త చెదారా లను రోడ్లపై, కాలువల్లో వేయకుండా మున్సిపల్ రిక్షాలో లేదా, చెత్త కుండీలో వేయాలని సూచిం చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పులి శ్రీనివాసుల రెడ్డి, శానటరీ సెక్రటరీలు, రాజశేఖర్, మాలకొం డయ్య, తదితరులు పాల్గొన్నారు.

జూలై 9న అంగన్‌వాడీల దేశవ్యాప్త సమ్మె



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ కార్యదర్శి వెంకటేశ్వర్లు

లింగసముద్రం: అంగన్‌వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం పెద పవని సెక్టార్ పరిధిలోని చినపవనిలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాధికార సర్వేలో నమోదైన ప్రభుత్వ ఉద్యోగి రూ.12 వేల జీతం అనే అంశా లను తొలగించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వా డీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 4 లేబర్ కోడ్లను రద్దు చేసి అన్ని రకాల యాప్‌లను రద్దు చేసి ఒకే యాప్ కిందకు తీసుకురావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం 9 మం దితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్ రమణ, కార్యదర్శిగా పి.శైలజ, కమిటీ సభ్యులుగా కె.సుభాషిణి, ఎం.మమత, ఏ.విద్యావ తి, ఎస్ సుజాత, డి.విజయ్‌కుమారి, మౌనిక,రేవతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీఐటీయూ గుడ్లూరు మండలం కార్యదర్శి కొట్టే వెంకయ్య, ఏ.జ్యోతి, జి.శ్యామల, సర్దరీ, శంషాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన



ఉపాధి హామీ కూలీలతో ఏపీవో దయాసాగర్

వలేటివారిపాలెం: మండలంలోని బడేవారిపాలెం, శామీరపాలెం గ్రామాల్లోని ఉపాధి హామీ పనులను మండల ఏపీవో దయాసాగర్ శుక్రవారం అకస్మా త్తుగా తనిఖీ చేశారు. ముందుగా మస్టర్‌లు, రికార్డులు పరిశీలించారు. మస్టర్‌ల ప్రకారం హాజరు అవుతున్నారా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ అసి స్టెంట్‌లు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు సమయ పాలన పాటించేలా చూసుకోవాలన్నారు. కొలతల ప్రకారం పనిచేసిన వారికే మస్టర్లు వేయమని ఆయన సూచించారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు తాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు ఉన్నారు.